జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

బుధవారం | 15 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 15

# నగర వీధుల్లో నీలి ప్రవాహం... అడుగడుగునా అంబేద్కర్ స్మరణ



**హసన్ పర్తి, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** ఆకాశమంత నీలి రంగు... సముద్రమంత జనప్రవాహం... గుండె లోతుల్లోంచి ఉవ్వెత్తున ఎగసి పడిన "జై భీమ్" నినాదాలతో వరంగల్ నగరం మార్మోగింది. భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వర్ధన్నపేట

మిగతా 2 లో...



# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన దారిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం
- అంబేద్కర్ ఆశయాల అమలే నిజమైన ఘన నివాళి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి ):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల కృషికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బిఆర్ అంబేద్కర్ చూపిన దారిలోనే ప్రజాస్వామ్య భవిష్యత్తు నిర్మాణమైందని, మహోన్నత వ్యక్తుల ఆశయాలను అమలు చేయడమే నిజమైన ఘన నివాళి అని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బిఆర్అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటి చైర్మన్ జన్ను రవి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ సమావేశ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై సభాస్థలి సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల

మిగతా 2 లో...

# అంబేద్కర్ కు ఘన నివాళులు



ఘనంగా 135వ జయంతి వేడుకలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి):** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరివాడని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల రాజయ్య, డాక్టర్ కడియం కావ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండీ రియాజ్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయంతి సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరిసిల్ల రాజయ్య, అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని

మిగతా 2 లో...

# ప్రధానితో సంభాషించిన గురుకుల విద్యార్థిని వరంగల్ కు గర్వకారణం




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, వరంగల్ ఈస్ట్ కు చెందిన విద్యార్థినులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. కాలేజీకి చెందిన ఎన్ ఎస్ఎస్ వాలంటీర్ జీవన్ జ్యోతి (బి.కాం సీఏ ఫైనల్ ఇయర్) మరియు మానస (ఎంపీసీ ఫైనల్ ఇయర్) దేశవ్యాప్తంగా నిర్వహించిన "బడ్జెట్ క్వెస్ట్–2026" క్విజ్ లో ప్రతిభ కనబరిచి ఎంపిక కావడం విశేషం. మై భారత్ పోర్టల్ ద్వారా నిర్వహించిన ఈ క్విజ్ లో దేశం నలుమూలల నుండి విద్యార్థులు పాల్గొనగా, తమ ప్రతిభతో ఎంపికైన ఈ విద్యార్థినులు వరంగల్ కు గర్వకారణంగా నిలిచారు. ఈ విజయంలో

మిగతా 2 లో...

# అంబేద్కర్ ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం – కలెక్టర్ పిలుపు

- ఘనంగా డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** అంబేద్కర్ ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పిలుపు నిచ్చారు. మంగళవారం, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి మునిసిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పూలమాల వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2 లో...



## నగర వీధుల్లో నీలి ప్రవాహం...

# అడుగడుగునా అంబేద్కర్ స్మరణ

(మొదటి పేజీ తరువాయి...)



ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమానత్వ నడక ప్రజల్లో విశేష స్పందన రేకెత్తించింది.ఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగారి ప్రీతం, రాష్ట్ర గ్రంథాలయ సంస్థాధ్యక్షుడు మహమ్మద్ రియాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజ్ఞాన జ్యోతి యాత్రతో ప్రారంభమైన ఈ మహోత్సవం నగర వీధుల్లో అద్భుత దృశ్యాలను సృష్టించింది. హసన్ పర్తి నుంచి హన్మకొండ వరకు నీలి జెండాల సందడి హసన్ పర్తి నుంచి ప్రారంభమైన ద్విచక్ర వాహన ర్యాలీ నగరమంతా చుట్టేసింది. గాలిలో రెపరెపలాడుతున్న నీలి జెండాలు, హారన్ల మోతల మధ్య యువత ఉత్సాహం ఉప్పొంగింది. జిల్లా పట్టణ యువజన అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో ఐదు వందలకు పైగా ద్విచక్ర వాహనాలతో యువకులు భారీగా పాల్గొనగా, ర్యాలీ జనసంద్రంగా మారింది.కాకతీయ విశ్వవిద్యాలయం కూడలి వరకు సాగిన ఈ ప్రదర్శనలో ప్రతి ఒక్కరూ ఒకే నినాదంతో ముందుకు కదిలారు. సమానత్వ నడక రూపంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక న్యాయం కోసం సాగిన చైతన్య యాత్రగా నిలిచింది.కలెక్టరేట్ వరకు పాదయాత్ర... నాలుగు వేల మందికి పైగా హాజరుకాకతీయ విశ్వవిద్యాలయం కూడలి నుంచి కలెక్టరేట్ వరకు సాగిన పాదయాత్రలో సుమారు నాలుగు వేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. నగర వీధులు నీలి సముద్రాన్ని తలపించగా, ఎటు చూసినా అంబేద్కర్ అభిమానులే కనిపించారు.చిన్నా పెద్దా, వృద్ధులు, యువత ఇలా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా అడుగులో అడుగు వేస్తూ ముందుకు సాగారు. డప్పుల దరువులు, పాటలు, అంబేద్కర్ గొప్పతనాన్ని చాటిచెప్పే గీతాలతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.ప్రజల మధ్య ఎమ్మెల్యే... ప్రత్యేక ఆకర్షణప్రజా ప్రతినిధిగా కాకుండా సాధారణ అంబేద్కర్ అభిమాని లా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జనంతో కలిసి నడవడం ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన పిలుపుతో భారీగా తరలివచ్చిన జన సందోహం చూస్తుంటే వరంగల్ గడ్డపై అంబేద్కర్ సిద్ధాంతాలు మరింత బలపడుతున్నాయని స్పష్టమవుతోంది.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి





(మొదటి పేజీ తరువాయి...)

ఘటించి,జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు,రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషి మరువలేనివని,బిఆర్ అంబేద్కర్ ఘన కీర్తి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందడంతో పాటు ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు,సామాజిక న్యాయం కోసం చేసిన అసాధారణ కృషి చిరస్మరణీయమైనవని, సమానత్వం,స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు.చదువు, సమీకరించు,పోరాడు అనే నినాదాలతో యువత ముందుకు రావాలని,జ్ఞానం లేని పోరాటం దిశ లేని ప్రయాణం వంటిదని అంబేద్కర్ విశ్వసించేవారని వారి బాటలోనే యువత జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతకు శాశ్వత ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్య మాత్రమే సామాజిక మార్పు సాధ్యం చేస్తుందని, అన్నివర్గాల ప్రజా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి కొనియాడారు.ఈ సందర్భంగా ములుగు మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ మాట్లాడుతూ..135వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని మహానుభావుడు చూపించిన మార్గంలోనే కుల,మత వర్ణ వర్గ ప్రాంత భేదాలు లేకుండా అందరూ కలిసి సమాజ అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్ర కళ,వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా,ఆర్డీఓ వెంకటేష్,డిఎస్పీ కిషోర్ కుమార్,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జన్ను రవి, కార్యవర్గ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానితో సంభాషించిన గురుకుల విద్యార్థిని వరంగల్ కు గర్వకారణం




(మొదటి పేజీ తరువాయి...)

భాగంగా జీవన్ జ్యోతికి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో వర్చువల్ గా సంభాషించే అరుదైన అవకాశం లభించింది. ఏప్రిల్ 12, 13 తేదీలలో హైదరాబాద్ లోని కాన్హ శాంతి వనం వద్ద జరిగిన ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా సాగింది. ఈ సందర్భంగా యువజన వ్యవహారాలు, క్రీడల శాఖకు చెందిన కేంద్ర మంత్రి హాజరై విజేతలైన విద్యార్థులను అభినందించారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా జీవన్ జ్యోతి "నారీ శక్తి యూత్ పార్లమెంట్" కార్యక్రమంలో పాల్గొని మహిళా సాధికారతపై తన అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తం చేసింది. ఈ వేదిక ఆమె నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యాన్ని మరింత మెరుగుపరిచింది. ఈ విజయంతో కాలేజీకి మంచి పేరు తీసుకురావడంతో పాటు, ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిగా నిలిచింది. కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ మరియు అధ్యాపకులు విద్యార్థినులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు



(మొదటి పేజీ తరువాయి...)

అందించిన మహనీయుడు అని కొనియాడారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, అంబేద్కర్ ఒక్క వర్గానికే పరిమితి కాలేదని, ఆయన అందరివాడని అన్నారు. మహిళలకు ఓటు హక్కు, సమాన అవకాశాలు కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.డాక్టర్ ఎండీ రియాజ్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఎన్నో కష్టాలను అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. రిజర్వేషన్లు కోల్పోయిన హక్కులను తిరిగి పొందేందుకు కల్పించినవని వివరించారు.మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం విలువలను ఆచరణలో పెట్టాలని సూచించారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, రాజ్యాంగమే దేశ ఐక్యతకు బలమైన ఆధారం అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం – కలెక్టర్ పిలుపు

(మొదటి పేజీ తరువాయి...)

డా. బి. ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం ఏసిపి పండరి చేతన్ నితిన్, ఆర్డీఓ గోపీరాం, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఇతర అధికారులు, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు కూడా డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు గద్దర కిషోర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు డా. సుగుణాకర్ రాజు, డా. రాజమౌళి, గద్దల నరసింహారావు, మేడ శ్రీనివాస్, పరనాది వెంకటస్వామి, అడ్వకేట్ సాదిక్ అలీ, అనిత, నీర్మల రాములు, మల్లిగారి రాజు, మల్లిగారి మధు, కన్నారపు ఉపేందర్, జెర్రిపోతుల కుమార్, రాగల్ల ఉపేందర్ , ఉడుగుల సాగర్, గిరిమల్లె రాజు, గువ్వల రవి, గజ్వేలి ప్రతాప్, తిప్పారపు విజయ్, పోట్ల శేఖర్, వైదులు భిక్షపతి, సుద్దాల కుమారస్వామి, జెర్రిపోతుల ఉపేందర్, సంతోష్, అమృత, నర్సయ్య, మౌనిక,డాక్టర్ కృష్ణ, మేడ శ్రీనివాస్,సౌద రమేష్, విజయ్, వాంకుడు అనిత, బూడిద గోపి, డాక్టర్ వంశీ, డాక్టర్ బిక్షపతి, గద్దల నరసింహారావు, బొట్ల సుమతి, దామర మౌనిక, వార్డు కౌన్సిలర్లు, తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వల్భాపూర్ లో ఘనంగా విగ్రహావిష్కరణ

- **అంబేద్కర్ ఆశయాలే మా అజెండా: ఎమ్మార్పీఎస్**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమాన్ని గ్రామ ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అంబాల సంపత్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ కమిటీ సంయుక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు, గ్రామ పెద్దలు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేందుకు అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహావిష్కరణకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అంబేద్కర్ ఆలోచనలు దారి దీపంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్, వార్డ్ సభ్యులు అంబాల కిషోర్, నూరేళ్ళ కుషాల్ కుమార్, అంబాల సంజీవ్ రావు, రవి, బాబు, తో పాటు అంబేద్కర్ విగ్రహావిష్కరణకు కృషిచేసిన వారు గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, ఐలయ్య, మహేందర్, రాజేశం, సుదర్శన్, శంకర్, నాగరాజు, రాజు, అడ్వకేట్ పవన్ కుమార్, యువ నాయకులు రాహుల్, రజనీకాంత్, వినోద్, సాగర్, నరేష్, కుమారస్వామి,ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, యువకులు,గ్రామస్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం విశేషంగా నిలిచింది.

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- పెంబర్తిలో సమానత్వ సందేశంతో సహపంక్తి భోజనం





**హసన్‌పర్తి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో సహపంక్తి భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనం వద్ద ఏర్పాటు చేసిన ఈ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, రాష్ట్ర ఆర్థిక సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రాజయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. దేశ పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ పీఠికను అందరూ కలిసి సామూహికంగా పఠించి, రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ ఒకే పంక్తిలో కూర్చుని భోజనం చేసి సమానత్వ భావనను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అమూల్యమైన సంపద అని, సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా చేపట్టిన న్యాయ్ యాత్ర స్ఫూర్తితో ఈ సహపంక్తి భోజనాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగమే దేశానికి రక్ష

- రాజ్యాంగ ఫలాలు అందరికీ చేరాలి
- డిబిఎఫ్ నాయకులు చుంచు రాజేందర్




**హసన్‌పర్తి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులు ఇంకా రాజ్యాంగ ఫలాల కోసం ఎదురు చూడటం సరికాదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. దళితులకు శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని, అఘాయిత్యాల నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సూచించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా దేవన్నపేట గ్రామంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో చుంచు విజేందర్, అయ్యల రాంరెడ్డి, సందెల రవిందర్ (చిన్న), చుంచు రవిందర్, చుంచు నరేష్, పొలెపాక ఆశోక్, కస్తూరి రవి, బచ్చలికూర సారంగపాణి, పొలెపల్లి సదానందం, చుంచు సుందర్, పొలెపల్లి రవి, ఎల్లయ్య, కాశబోయిన సదానందం, బీమయ్య, మోహన్ రెడ్డి, రవిందర్ నాయక్, అయిలయ్య, కొమురయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట ప్రదర్శన క్షేత్రం

- నాణ్యమైన విత్తనాలు వెయ్యండి అధిక దిగుబడి పొందండి



**ఆత్మకూరు, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** ఆత్మకూర్ మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శాంభవి అగ్రి సీడ్స్ కంపెనీ మొక్కజొన్న రకాలు డీహెచ్ 633 అనే రకం గోపిరెడ్డి గోపి విత్తనం ఎంచుకోవడం వల్ల అధిక దిగుబడి వచ్చింది. మరియు ఈ విత్తనాలు మొలక శాతం 99% వచ్చింది కర్ర బలంగా ఉంది. బెండు సన్నగా ఉండి గింజ కోసేల్ల వచ్చింది కంకి సైజు పెద్దగా ఉండి బలంగా ఉంది అని రైతులకు తెలియపరచడానికి పంట వివరాలు చెప్పడం జరిగింది. ఈ విత్తనాలు ఎంచుకున్న రైతులందరికీ పంట అధిక దిగుబడి వస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్ హిమగిరి ఫర్టిలైజర్ యజమాని బైరి సూర్యప్రకాష్ కంపెనీ ప్రతినిధులు శాంభవి అగ్రి సీడ్స్ కంపెనీ మేనేజర్ అఖిల్ సాయి గౌడ్, డీజిఎం నటరాజ్ గౌడ్, ఎస్ ఓ హరికృష్ణ ఎండిఓ వంశీ, రైతులు పాల్గొన్నారు.

## దేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు అంబేద్కర్

- రాజ్యాంగ పరిరక్షణ దేశ పౌరులందరిదీ
- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్



**ఆత్మకూరు, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత సకలజనుల సౌభ్రాతృత్వం కోరిన మహనీయుడు ప్రపంచంలోని చదువుల తల్లి సరస్వతి సుపుత్రుడు గా భారతదేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఐ ఆర్ సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు, స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. తన జీవితాన్ని ధారపోసి మానవాళికి సర్వ హక్కులు అందించి అనగారిన వర్గాలకు అండగా నిలిచిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసన సభ, మండలిలో తీర్మానం చేసి చట్టబద్ధత కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి పంపిస్తే బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీసీలు హక్కులు పొందకుండా బీజేపీ అడ్డుపడుతుందని మండిపడ్డారు. అంబేద్కర్ దేశ ప్రజాస్వామ్య పాలన కోసం అందించిన రాజ్యాంగం, బిజెపి కేంద్ర ప్రభుత్వ నియంత పాలనలో బందీ కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులుగా అందరిదని మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బయ్య కుమార్ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బరుపట్ల కిరీటి, పరికరాల వాసు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, దళిత సంఘ ముఖ్య నాయకుడు మహేందర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు జేపాల్, ఓబిసి నియోజకవర్గ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఎరుగొండ రవీందర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు కాడబోయిన రవి, రాజకుమార్, కాంగ్రెస్ నాయకులు రేవూరి జలంధర్ రెడ్డి, అలువాల రవి పవిత్ర దళిత సంఘాల ముఖ్య నాయకులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన మల్లేశం గౌడ్



**పరకాల, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి):** పరకాల నియోజకవర్గంలోని పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో మంగళపెల్లి రాజు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే , లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనంతో కులవివక్షకు గురైకూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులు అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళి అని మల్లేశం గౌడ్ అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్.ఆర్.విద్యార్థిని "శ్రీ" కారం

- 977 మార్కులతో సత్తా చాటిన బోనగాని శ్రీ చందన



**సంగెం, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సంగెం మండలం లోహిత గ్రామానికి చెందిన ఎస్.ఆర్. జూనియర్ కళాశాల విద్యార్థిని బోనగాని శ్రీ చందన అద్భుత ప్రతిభ కనబరిచారు. అత్యంత కఠినమైన పోటీలోనూ పట్టుదలతో చదివి 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించి అందరినీ అశ్చర్యపరిచారు.

**విజయానికి కారకులు:** తన ఈ విజయానికి తల్లిదండ్రులు బోనగాని శ్రీనివాస్–సంధ్యారాణి ప్రోత్సాహం, కళాశాల అధ్యాపకుల సరైన మార్గదర్శకత్వమే కారణమని శ్రీ చందన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

**అభినందనల జల్లు:** మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీ చందనను స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు మరియు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

**గాయపర్తి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్వత విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మండల తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి గూగులోతు కిషన్ నాయక్, ఎస్సై ముత్యం రాజేందర్ విచ్చేసి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు ఇంటర్మీడియట్ లో 1000 కి 957 మార్కులు సాధించిన మంద రూప వెంకన్న దంపతుల కుమారుడు మంద యశ్వంత్ కి శాశ్వత విగ్రహాల కమిటీ అధ్యక్షులు దళిత రత్న ఐత మల్లేష్ ఆధ్వర్యంలో పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, జినుగు అనిమిరెడ్డి, కలిసి భారత రాజ్యాంగ పుస్తకాన్ని యశ్వంత్ కు అందించారు.

# సమానత్వానికి ప్రతీక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

- **సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తికి మార్గదర్శి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన జీవిత పోరాటం,ఆలోచనలు,దేశానికి అందించిన సేవలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం.1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మౌలో జన్మించిన అంబేద్కర్ చిన్ననాటి నుంచే అంటరానితనం అనే క్రూరమైన సామాజిక వ్యాధిని ఎదుర్కొన్నారు. పాఠశాలలో కూడా వివక్షను ఎదుర్కొంటూ, తరగతి గదిలోకి అనుమతి లేక బయట నుంచే పాఠాలు వినాల్సిన పరిస్థితులు ఆయనను కృంగదీసినా, అదే సమయంలో ఆయనలో విద్యాపట్ల అచంచల సంకల్పాన్ని పెంచాయి.బరోడా మహారాజు సియాజీ రావు గైక్వాడ్ సహకారంతో ఉన్నత విద్యను అభ్యసించిన అంబేద్కర్, బొంబాయి విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడై, అనంతరం అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయం, ఇంగ్లాండ్‌లోని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఉన్నత చదువులు పూర్తి చేశారు. ఆర్థిక శాస్త్రం, న్యాయ శాస్త్రం, రాజకీయాలు, సామాజిక శాస్త్రాలపై ఆయనకు ఉన్న లోతైన అవగాహన ఆయనను అసామాన్య పండితుడిగా నిలబెట్టింది.సామాజిక అసమానతల నిర్మూలన కోసం అంబేద్కర్ చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయింది. మహారాష్ట్రలోని మహద్ చెరువు పోరాటం ద్వారా దళితులకు నీటి హక్కును సాధించడం ఆయన సామాజిక ఉద్యమాలకు ప్రతీకగా నిలిచింది. అంటరానితనం నిర్మూలన,సమాన హక్కుల సాధన ఆయన జీవిత లక్ష్యాలుగా మారాయి.రౌండ్



టేబుల్ సమావేశాల్లో దళితుల హక్కుల కోసం ఆయన చేసిన వాదనలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని సైతం ఆలోచింపజేశాయి. స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగ రచన బాధ్యత ఆయనకు అప్పగించబడటం ఆయన ప్రతిభకు నిదర్శనం. కేవలం 2 సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజుల్లో రాజ్యాంగాన్ని రూపొందించి, దేశానికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మౌలిక సూత్రాలను అందించారు. మహిళల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి అపారమైనది. సమాన అవకాశాలు, ఓటు హక్కు, కార్మిక హక్కులు వంటి అనేక సంస్కరణలు ఆయన ఆలోచనల ఫలితమే. సమాజంలో వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందాలని ఆయన కలగన్నాడు. అయితే, అంబేద్కర్ చూపిన మార్గాన్ని పూర్తిగా ఆచరణలో పెట్టడంలో సమాజం ఇంకా వెనుకబడి ఉంది.

ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు మాత్రమే కాకుండా బాధ్యతలను కూడా అందిస్తుంది. వాటిని సక్రమంగా వినియోగించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.ప్రపంచ దేశాలు అంబేద్కర్‌ను గౌరవంగా స్మరించుకుంటున్న ఈ సందర్భంలో, ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టడం ప్రతి భారతీయుడి కర్తవ్యంగా మారాలి. నిజమైన అంబేద్కర్ వారసులుగా సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం కోసం కృషి చేయాలి.

**"విద్య పొందండి – సంఘటితమవండి – పోరాడండి" అనే అంబేద్కర్ సందేశం నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తోంది.**



వ్యాసకర్త ప్రజా జ్యోతి హన్మకొండ జిల్లా ప్రతినిధి
బోజ శ్రీనివాస్ రెడ్డి

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- **పరకాలలో నివాళులర్పించిన నేతలు**



**పరకాల, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి ):**పరకాల పట్టణంలోని సిఎస్ఐ ఎస్సీ కాలనీ సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మాజీ చైర్మన్ సోదా అనితా రామకృష్ణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కట్కూరి దేవేందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్లు దబ్బేట రమేష్, అర్షం అశోక్, వైద్యులు డాక్టర్ సిరంగి సంతోష్, డాక్టర్ రజినీకాంత్, డాక్టర్ గౌతమ్, డాక్టర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్ ఎకు దివ్య, కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్, గూడెల్లి సదన్ కుమార్, అల్లే దశరథం, పోరండ్ల మౌనిక వేణు, బండి శ్రీధర్, పసుల లావణ్య రమేష్, గొడుగు రజిత నాగరాజు, నాయకులు చిన్నాల గోనాథ్, చందుపట్ల రాఘవ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎకు రాజు, బండి సదానందం గౌడ్, నల్లెల్ల జ్యోతి అనిల్, బొచ్చు అనంత్,అడ్వకేట్లు మెరుగు శ్రీనివాస్, ఒంటెరు రాజమౌళి, బందెల స్వామి, పాస్టర్లు రెవ. ప్రదీప్ బాబు, రెవ. సుధాకర్, రెవ. గుర్రం సత్యనందం, మాజీ సర్పంచ్లు అల్లం రఘునారాయణ, అమూదాలపల్లి మల్లేష్, బీజేపీ నాయకులు గాజుల నిరంజన్, కుక్కల శ్రీధర్, ఆకుల శ్రీధర్, సురేష్, మీడిదొడ్డి నరేష్, దుబాసి కృష్ణ ప్రసాద్, ఎస్సీ కాలనీ యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

- **అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఏరుకొండ రవిందర్ గౌడ్**



**ఆత్మకూరు, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పిఎసిఎస్ మాజీ చైర్మన్, నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ తెలిపారు. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ మాజీ చైర్మన్, నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వేడుకల సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పుష్పార్చనలు చేసి, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. అనంతరం ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, అంబేద్కర్ భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన కృషి అపారమని, విద్య, స్వాభిమానమే అభివృద్ధికి మూలస్తంభాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో నడుస్తూ సామాజిక సమానత్వం, సోదరభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాదళ్ కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్

- **తక్కళ్లపహాడ్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

**దామెర, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి ):**సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్, భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తక్కళ్లపహాడ్ సర్పంచ్ దాడి వసంత రమేష్ తెలిపారు. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు దామెర మండలం తక్కళ్లపహాడ్ గ్రామంలో ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వేడుకల సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పుష్పార్చనలు చేసి, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన కృషి అపారమని, విద్య, స్వాభిమానమే అభివృద్ధికి మూలస్తంభాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో నడుస్తూ సామాజిక సమానత్వం, సోదరభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాదళ్ కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నీరుకుళ్లలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆత్మకూరు, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)** :ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచంలోనే జ్ఞాని అయిన అంబేద్కర్ ను స్మరించుకుంటూ గ్రామాల్లో వాడవాడనా ర్యాలీలతో తిరుగుతూ జై భీమ్ జై జై భీమ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. నీరుకుళ్ళ గ్రామంలో ఉదయం గ్రామస్తులందరూ యువకులు వివిధ కుల సంఘ నాయకులు అందరు కలిసి గ్రామంలోని ప్రధాన కూడలిలో తిరుగుతూ అంబేద్కర్ చిత్రపటాన్ని చేత పట్టుకొని నీలి రంగు జెండాలతో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేస్తూ ఓ పండుగ వాతావరణం లో జరుపుకున్నారు. అనంతరం గ్రామ బస్టాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ అంటే అందరి వాడని అంబేద్కర్ చూపిన మార్గంలోని నడవాలని సూచించారు. అంబేద్కర్ అంటే ఒక ప్రపంచ జ్ఞాని అని ఆయన తెలిపారు. ప్రపంచంలో ఎక్కువగా పట్టాలు పొందిన మహనీయుడని అతను ప్రపంచానికే దార్శినికుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ నీలం రాజు, ప్రధాన కార్యదర్శి ఆర్షం మధుకర్, గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ కిన్నెర ప్రేమ్చంద్, సీనియర్ జర్నలిస్టులు ఆర్షం రాజ్ కుమార్, కోల రాజేందర్, వంగేటి ప్రభాకర్, ఆర్షం మధుసూదన్ గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు, అంబేద్కర్ రెస్టులు పిట్టల రాజమౌళి పొనుగోటి సత్యనారాయణ కొంగర ప్రశాంత పసుల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు ఉడుత మహేందర్ ,బలరాం సోషల్ మీడియా కన్వీనర్ ఉడుత రాజేందర్ వివిధ కుల సంఘ నాయకులు తదితరులు అందరు పాల్గొని అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

# పోలీస్ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ప్రతిభావంతమైన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా గొప్ప సంఘ సంస్కర్తగా సేవలందించారని తెలిపారు.ముఖ్యంగా సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు.నేటి యువత అంబేద్కర్ ఆశయాలను లోతుగా అర్థం చేసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి విలువలను జీవితంలో అనుసరించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలంటే అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, ఆర్ఐ రత్నం, ఆర్ఎస్ఐ ఫిరోజ్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించరు. అంబేద్కర్ విగ్రహం పక్కన సభా ప్రాంగణం ఏర్పాటుచేసి అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లింగాల రామయ్య అధ్యక్షతన గ్రామ ప్రజలు వివిధ కుల సంఘం నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ యొక్క పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని వక్తలు తెలిపారు.135 వ జయంతి సందర్భంగా ర్యాలీ తీస్తూ ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హస్తిన భాను, అక్బర్ ఖాన్, వార్డు సభ్యులు మరియు గుడ్ మార్నింగ్ స్కూల్ కరస్పాండెంట్ శశి, ఉత్సవ కఉత్సవకమిటీ సభ్యులు నల్లబూగ ధర్మయ్య,బెల్లంపల్లి సురేష్, మేరుగు లక్ష్మణ్,పి ఆర్ టి యు జిల్లా కార్యదర్శి పసుల శంకర్, వేమునూరు జక్కయ్య,గోల్కొండ కిరణ్, చింతకుంట్ల రాము, చింతకుట్ల సదానందం, మంథని రవితేజ, సాగర్ పాల్గొన్నారు.

# మట్వాడ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** వరంగల్ సబ్ డివిజనల్ పరిధిలోని మట్వాడ పోలీస్ స్టేషన్‌లో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎన్. కరుణకార్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం అనే ఆయన గొప్ప సిద్ధాంతాలను కొనియాడారు. అనంతరం ఇన్స్పెక్టర్ ఎన్. కరుణాకర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి పౌరుడికి ఆదర్శమని, ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే వారు రాజ్యాంగ విలువలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజల హక్కుల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనే అందరి లక్ష్యం కావాలి..!

- **బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య**



**సంగెం,ఏప్రిల్14(ప్రజాజ్యోతి);** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వాసం సాంబయ్య మాట్లాడుతూ..ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచే గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.కులమతాలకు అతీతంగా,సమాజంలో అట్టడుగున ఉన్న పేదలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.నేటి యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని,విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.బహుజన వర్గాల హక్కుల రక్షణ కోసం,సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకుంటూ, ఆయన చూపిన బాటలో నడవాలని కార్యకర్తలకు,ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ ప్రజా సంఘం నాయకులు ఈశ్వర్,రాజు, వెంకన్న,స్థానిక ప్రజాప్రతినిధులు,దళిత సంఘాల ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి )**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు శ్రీజ, మనక్క, వెంకటేష్, తేజస్విని, శ్రావణి, అంబేద్కర్ కమిటీ చైర్మన్ సురేందర్, మాజీ సర్పంచ్ సునీత, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ జయంతి, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం



**పర్వతగిరి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా పర్వతగిరి ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, సమానత్వం మరియు న్యాయం వంటి విలువలను ఆచరణలో పెట్టాలని అధికారులు పిలుపునిచ్చారు. జయంతి వేడుకలతో పాటు రోడ్డు భద్రతా వారోత్సవాలు కూడా నిర్వహించారు.ఇందులో భాగంగా రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ, అంబేడ్కర్ గారి ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకాలని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం నెలకొల్పడంలో ఆయన చేసిన కృషి అపూర్వమని అన్నారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శేషాంజన్ స్వామి, సూపరింటెండెంట్, ఏపీలో లతో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఆశయాలను కొనసాగిద్దాం..!

- **బిజెపి మండల అధ్యక్షుడు దామెరుప్పల చంద్రమౌళి(సి.ఎం)**



**సంగెం,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం రోజున సంగెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి మాట్లాడుతూ..దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్గూర్ రంగంపేట సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి,మైనార్టీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా,ప్రధానకార్యదర్శి పవన్ సాయి,రంగరాజు కృష్ణ,మండల కార్యదర్శి నంద్యాల సతీష్,సారమ్మ,బాబు,రాజు,ఎల్లయ్య, అశోక్,రాంబాబు, పాణి, సింగం చంద్రమౌళి,మాజీ ఉపసర్పంచ్ రాజావిర్,అశోక్, పాల్గొన్నారు .

# రాయపర్తి తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాయపర్తి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాయపర్తి మండల తాసిల్దార్ కార్యాలయం రాయపర్తి లో తహసిల్దార్ ఎం శ్రీనివాస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలతో 135వ జయంతి వేడుకలు ఘనంగానిర్వహించినారు . కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది కే చంద్రమోహన్ ఆర్ ఐ జి పి ఓ లు సురేష్ యుగంధర్ మరియు సిబ్బంది సోమయ్య రా పాల్గొన్నారు.



# ఎల్కతుర్తిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి





- **ముఖ్య అతిధిగా సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ సర్పంచ్ మునిగడప లావణ్య**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్, సర్పంచ్ మునిగడప లావణ్య అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పులి రమేష్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ముందుగా మన కుటుంబాన్ని చూసుకోవాలి మన పిల్లలు ఏం చదువుతున్నారు ఏం చేస్తున్నారు అని ప్రతి తల్లి తండ్రి గమనించాలి. యువత డ్రగ్స్ గంజాయి లాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా పిల్లల భవిష్యత్తు గురించి శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రోడ్డు భద్రత గురించి ప్రజల్లో అవగాహన చేయాలి. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. మద్యం సేవించడం ప్రమాదకరమని అన్నారు. ప్రతి గ్రామంలో వార్డు మెంబర్స్ సర్పంచ్ హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదని గ్రామపంచాయతీలో తీర్మానం చేయాలన్నారు. నో హెల్మెట్ నో ఎంట్రీ బోర్డు పెట్టాలన్నారు. అలాగే ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు. ఆయన చిన్నతనం నుండే ఎన్నో అవమానాలు చీదరింపులు భరించాడు. ఆయన గురువు గారైన అంబేద్కర్ పేరును తన పేరుగా మార్చుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గా పేరుపొందిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అలాగే తన సిబ్బందితో అంబేద్కర్ జయంతి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రోడ్డు భద్రత అందరూ పాటించాలని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. ఈ సమావేశం దాట్ల నరేష్ అధ్యక్షతన జరిగినది. మహనీయుల జయంతి మరియు వర్ధంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ అంబాల సుమన్, ప్రధాన కార్యదర్శి బొంకూరి కార్తీక్, కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చదిరం రాకేష్, కోశాధికారి మేకల కిషన్, ముఖ్య సలహాదారు ఆరెపల్లి చంద్రమౌళి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, ఎల్కతుర్తి సర్పంచ్ మునిగడప లావణ్య, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు వివిధ పార్టీ నాయకులు బహుజనవాదులు అంబేద్కర్ వాదులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయా సాధన కోసం నేటి యువత కృషి చేయాలి, సర్పంచ్ చింతల ఉమా



**శాయంపేట ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి :** అంబేద్కర్ ఆశ సాధన కోసం నేటి యువత కృషి చేయాలని సర్పంచ్ చింతల ఉమా అన్నారు. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ గారి ఆలోచన విధానంతో, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి, అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు మారపల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ రైతు వేదిక పక్కన ఉన్న అంబేద్కర్ స్థలంలో అంబేద్కర్ భవన నిర్మాణాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి మొగ్గం సుమన్, సహాయ కార్యదర్శి పెంబర్తి భరత్, ఉపాధ్యక్షులు మారపెల్లి సుధాకర్, గౌరవ సభ్యులు అంకేశ్వరపు ఐలయ్య, అరికిల్ల దేవయ్య, రేణుగుంట్ల సదయ్య, కొమ్ముల సతీష్, దైనంపెల్లి సుమన్, మామిడిపెల్లి సాంబయ్య, మారపల్లి మోహన్, నందం, కరుణ్ బాబు, గడిపే విజయ్, ప్రతాప్, ప్రసాద్, ప్రభాకర్, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**శాయంపేట ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి :** మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని ధారపోసిన గొప్ప మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలోని పౌరులందరికీ భారత రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం, స్వేచ్ఛ సమాన హక్కులు కల్పించిన గొప్పతత్వవేత్త అంబేద్కర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా రిజర్వేషన్ల అమలు ప్రక్రియ గాని, పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాజ్యాంగ విలువలను పెంపొందించే విధంగా కృషి చేస్తుందన్నారు. అన్ని రంగాల్లో వివక్ష రహిత సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహా దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. ప్రపంచంలోనే భారత దేశ పౌరుడు విశ్వ నరుడిగా ఎదిగేందుకు దోహదపడేలా రాజ్యాంగాన్ని నిర్మించిన ప్రపంచ మేధావి అని గుర్తు చేశారు.అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి దుబాసి కృష్ణమూర్తి పత్తిపాక సర్పంచ్ గజ్జి ఐలయ్య నిమ్మల రమేష్ డిటి రెడ్డి మారేపల్లి కట్టయ్య సాంబయ్య శంకరాచారి వీరన్న దామర కొండ కొమురయ్య కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జీలుగులలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా-2027 లో విగ్రహావిష్కరణకు కంకణం

- **సమానాత్వమే లక్ష్యం జయంతి వేదికగా నేతల సందేశం**
- **అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి నాయకులు**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణంలో మరియు చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్, ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. గ్రామంలో అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తరింప చేయాలని ఆయన చూపిన సమానత్వ మార్గాన్ని అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నాయకులు మాట్లాడుతూ, వచ్చే 2027 అంబేద్కర్ జయంతి నాటికి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఇందుకోసం గ్రామస్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పలు నాయకులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ సేవలు ప్రశంసనీయం



**ఎల్కతుర్తి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సిఐ పులి రమేష్ పోలీస్ శాఖలో తన సేవలతో మంచి పేరు సంపాదించుకున్నారు. ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని ఎల్కతుర్తి వంగర భీమదేవరపల్లి పోలీస్ స్టేషన్లో ఆయన సామర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారు. పులి రమేష్ గతంలో వరంగల్ జిల్లాలో కూడా దీర్ఘకాలం పనిచేసి మంచి అనుభవాన్ని సంపాదించారు. అలాగే జనగాం నర్సంపేట యానుమాముల ప్రాంతంలో పనిచేసిన అనుభవంతో పోలీస్ శాఖలో టాస్క్ ఫోర్స్ లో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. ఎక్కడైనా సంఘటన జరిగిన వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ జాతర సందర్భంగా 2025 -2026 సంవత్సరంలో పోలీస్ బందోబస్తును కట్టుదిట్టంగా ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడంలో సిఐ పులి రమేష్ కీలక పాత్ర పోషించారు. అలాగే గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ఎలాంటి సంఘటనలు జరగకుండా పగడ్బందీగా నిర్వహించారు. ముల్కనూర్ సమ్మక్క జాతర సమయంలో కూడా డీసీపీ ధార కవిత, సిపి సన్ ప్రీత్ సింగ్, ఏసీపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అధికారులతో కలిసి సామర్థవంతంగా పనిచేసే మంచి పేరు తెచ్చుకున్నారు. ఎల్కతుర్తి కార్మెల్ కాన్వెంట్ స్కూల్లో పాఠశాల విద్యార్థులకు మదక ద్రవ్యాల గురించి అవగాహన కార్యక్రమంలో శభాష్ అనిపించుకున్న సిఐ పులి రమేష్ 13-4-26-న చింతలపల్లి గ్రామంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో శభాష్ అనిపించుకున్న సిఐ పులి రమేష్ హెల్మెంట్స్ కార్యక్రమంలో పులి రమేష్ ఓపికతో చింతలపల్లి గ్రామంలో ఎవర్ని బయటి పనులకు వెళ్లకుండా సిపి సన్ ప్రీత్ సింగ్ వచ్చేంతవరకు గ్రామంలోనే గ్రామస్తులకు కొంతవరకు ఉపశమనం తెలిపారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ ప్రజలతో స్నేహపూర్వకంగా శాంతిభద్రతలను కాపాడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం కలిగి ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడంలో ఆయన ముందుంటున్నారు. పోలీస్ డిపార్ట్మెంట్లో యువ అధికారిగా సిఐ పులి రమేష్ తన కర్తవ్య నిష్ఠ క్రమశిక్షణతో పై అధికారులు మరియు ప్రజల ప్రశంసలు పొందుతూ ఎల్కతుర్తి ప్రాంతంలో మంచి గుర్తింపు పొందుతున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ కూకట్ల రాజు

**లింగాల గణపురం, ఏప్రిల్, 14 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుందారం గ్రామంలో గ్రామ సర్పంచ్ కూకట్ల రాజు బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితిలో మాత్రమే బయటికి రావాలని ప్రజల దాహం తీర్చడానికి ఏర్పాటు చేశామని గ్రామ ప్రజలు బాటసారులు ఉపయోగించుకోవాలని కోరుచున్నామన్నారు కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పాలమాకుల రవి, సీనియర్ నాయకులు వంగ నాగరాజు, వార్డు సభ్యులు సజ్జన ఉమేష్, రంజిత్, గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్ ర్యాలీ ప్రారంభం





- **టీజీవో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు**

**హనుమకొండ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మహనీయుల స్మృతిలో నిర్వహించిన మార్నింగ్ వాక్ ర్యాలీని టీజీవో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ ర్యాలీలో టీఎన్జీవో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, టీజీవో జిల్లా అధ్యక్షుడు ఆకవరం శ్రీనివాస్ కుమార్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులు, టీజీవో, టీఎన్జీవో నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలనే నినాదాలతో, మహనీయుల పాటలను డీజే సౌండ్స్ ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించేలా ర్యాలీ కొనసాగింది. అదాలత్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న అనంతరం జగన్ మోహన్ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంబేద్కర్ గారి దూరదృష్టి వలన దేశంలోని దళిత, బడుగు బలహీన వర్గాల హక్కులకు రక్షణ లభించిందని తెలిపారు. దేశానికి అత్యున్నత విలువలతో కూడిన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ వంటి చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు కూడా ఆయన ఆలోచనలే మార్గం సుగమం చేశాయని పేర్కొన్నారు. చిన్న రాష్ట్రాలు అభివృద్ధికి దోహదపడతాయని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నప్పటికీ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలు, పీఆర్సీ, విశ్రాంత ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇంకా అందడం లేదని తెలిపారు. ఈ హక్కులను సాధించేందుకు అంబేద్కర్ చూపిన మార్గంలో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ జేడీ అనురాధ, స్వామి, నాగరాజు, కౌసల్య దేవి, పీఆర్ఓ ప్రేమలత, అంజయ్య, ఆసనాల శ్రీనివాస్, అన్వర్ హుస్సేన్, రఘుపతి రెడ్డి, ఇరిగేషన్ ఏఈ పవిత్ర, హేమలత, టీఎన్జీవో కార్యదర్శి సోమయ్య, రాజేష్, పుల్లూరు వేణుగోపాల్, రాము నాయక్, టీజీవో ట్రెజరర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు, ఉద్యోగులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మండల కేంద్రం లో అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరైన

- **భూపాలపల్లి ఎమ్మెల్యే సత్తన్న**





**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 14** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ వార్డు సభ్యులు కొడపాక అనిల్ రజక సంఘం నాయకులు పసునూటి శంకర్ మైనార్టీ సంఘం నాయకులు ఎండి సైదులు ప్రొఫెసర్ రత్నం శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు ఈకార్యక్రమనికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు కట్టంగూరు రాం నరసింహారెడ్డి అయిత ప్రకాష్ రెడ్డి గ్రంధాలయ చైర్మన్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు వచ్చిన మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ముఖ్య అతిథుల చేతులను మీదుగా శాలువాతో సన్మానంచేసి అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకం బహుకరించడం జరిగింది అంబేద్కర్ ఆశయాలను వారు రాజ్యాంగం రాయడం వల్ల మనం పొందుతున్న రిజర్వేషన్లు హక్కులను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో గణపురం గ్రామ సర్పంచ్ కటుకురి రాధిక శ్రీనివాస్ భూపాలపల్లి మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ రేపక రాజేందర్ మార్కెటింగ్ డైరెక్టర్ కటుకూరు శ్రీనివాస్ అప్పయ్యపల్లి సర్పంచ్ ఎలకపల్లి రమేష్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు దూడపాక శంకర్ కట్ల శంకరయ్య మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ మామిండ్ల మల్లికార్జున్ బత్తిని శంకర్ మేరా యు భరత్ ఆర్గనైజర్ బి సురేష్ బీసీ సంఘాల జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు టిఆర్ఎస్ జిల్లా నాయకులు రత్నం రవి డీఎస్పీ జిల్లా కార్యదర్శి కంద రవి బీసీ సంఘాల అధ్యక్షుడు మండల పోతర్ల మల్లికార్జున్ మండల అధ్యక్షులు స్వామినాత వివిధ సంఘాల నాయకులు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు

# దామెర గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

- **డా.బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో సర్పంచ్ కల్పనా కృష్ణమూర్తి**





**దామెర, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** దామెర మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డా. బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో స్థానిక సర్పంచ్ గరిగే కల్పనా కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ రూపకర్త డా. బీ.ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాలకు హక్కులు కల్పించడమే కాకుండా మహిళలకు సమాన అవకాశాలు లభించేలా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యను ఆయుధంగా చేసుకుని మంచి మార్గంలో నడవాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తిని రాజు యాదవ్, వార్డ్ సభ్యులు , బత్తుల వాణి వేణు, నక్క రాజేందర్, దామెర అఖిల నితిన్, ఇమ్మడి భారతి రజినీకార్, మీరల రజిత రవి, వేల్పుల ప్రసాద్, బోడ శ్రీవాణి శ్రీనివాస్, మంతుర్తి రాకేష్, అశోద స్రవంతి రవి,సధిరం వంశీ, మరియు స్థానిక ప్రజలు, నాయకులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# కన్నతల్లికి తలకొరివి పెట్టిన కూతురు



**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** కుమారుడు లేడని ఆ తల్లి చింతించలేదు.. కొడుకు లేకపోయినా తామున్నామంటూ ఆ కుమార్తెలు ధైర్యాన్ని నింపారు. చివరకు కన్నతల్లి మరణించిన వేళ, తానే కొడుకై తలకొరివి పెట్టి ఆ కూతురు మాతృరుణం తీర్చుకుంది. వరంగల్ జిల్లాలో జరిగిన ఈ హృదయ విదారక ఘటన స్థానికులను కంటతడి పెట్టించింది.వివరాల్లోకి వెళ్తే.. చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన మెరుగు వీరలక్ష్మి (90) మంగళవారం గుండెపోటుతో కన్నుమూశారు. ఆమెకు కుమారులు లేరు, ఇద్దరు కుమార్తెలు పద్మ, యాకమ్మ ఉన్నారు. తల్లి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అయితే అంత్యక్రియల సమయంలో కుమారుడు లేని లోటు కనిపిస్తుందని భావించిన తరుణంలో.. కుమార్తెలు ఇద్దరూ ధైర్యంగా ముందుకు వచ్చారు. సంప్రదాయాలను గౌరవిస్తూనే, కన్నతల్లిపై ఉన్న మమకారంతో పెద్ద కుమార్తె పద్మ తల్లికి తలకొరివి పెట్టి అంతిమ సంస్కారాలు నిర్వహించింది. ఆడపిల్లలు కూడా కొడుకులతో సమానమని, తల్లిదండ్రుల పట్ల బాధ్యతను చాటడంలో తామేమీ తక్కువ కాదని నిరూపించారు. ఈ దృశ్యం చూసిన గ్రామస్తులు భావోద్వేగానికి లోనయ్యారు.

# తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుక



**ఖానాపుర ం/ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** ఖానా పురం మండలం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నంగునూరి రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుక నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ మాట్లాడుతూ..భారతదేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం ముందు భారత సమాజంలో కుల వివక్షతను స్వయంగా ఎదుర్కొని అప్పుడున్న గడ్డు పరిస్థితులను ఆకలింపు చేసుకొని ఈ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపాలంటే చదువు మాత్రమే మానవ జీవితానికి ప్రధానమని భావించి నాటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొని ఉన్నంత చదువు చదివి భారతదేశానికి అతి పవిత్రమైన రాజ్యాంగ గ్రంధాన్నిఅన్ని విలువలతో కూడుకున్న ప్రతి వర్గానికి ఏం చేస్తే పౌర సమాజానికి మేలు కలుగే విధంగా ఆలోచించి భారతరాజ్యాంగాన్ని రచించిన గొప్ప తత్వవేత్త. ప్రపంచ స్థాయిలో గర్వించదగ్గ మేధావిగా పేరు ప్రఖ్యాతలు పొందినారని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఐ చెను మల్ల స్వామి, జూనియర్ అసిస్టెంట్ రమేష్, జిపిఓ లు పుట్టపాక రమేష్, అల్లే అనిల్ స్థానికులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

- ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం – ఆర్థిక సాయం అందజేత



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కన్నాయిగూడెంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాబ్ సేవ సంస్థ మరియు ఏటూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఖోఖో క్రీడలో ఐదు సార్లు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన పుట్ట నేతాజీ, అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన శ్రేష్ఠ పరీక్షలో 1214వ ర్యాంక్ సాధించిన మేకల హేమంత్‌ను ఘనంగా సన్మానించి, ఆర్థిక సాయం అందజేశారు. మాబ్ సేవ సంస్థ ప్రతినిధి గవిడి నాగబాబు ఈ సాయం అందించారు. "గ్రామానికి గౌరవం తెచ్చిన విద్యార్థులు" ఈ సందర్భంగా గవిడి నాగబాబు మాట్లాడుతూ, పుట్ట నేతాజీ క్రీడా రంగంలో, మేకల హేమంత్ విద్యా రంగంలో సాధించిన విజయాలు ఏటూర్ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాయని తెలిపారు. ఇటువంటి ప్రతిభావంతులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజల పాల్గొనికతో విజయవంతమైన కార్యక్రమం ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే చిట్యాల రాజు, పూనెం రవి, కొక్కెరెక్కల రాజు, మండపు అంకుమల్లు, తల్లాడి లక్ష్మయ్య, చిట్యాల ముతేష్ మాచర్ల బాబు పుట్ట మల్లయ్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుకలు గ్రామంలో సామాజిక చైతన్యం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ దళిత నాయకులు





ములుగు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నాయకులు మంగళవారం ఘన నివాళులు అర్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అర్షం రఘు, బోడ రఘు, బొచ్చు సమ్మయ్య,బీట్ల కొమురయ్య, ఇనుముల సుధాకర్,కోగిల రాంబాబు, గోగు నర్సయ్య, కవ్వంపల్లి సారయ్య,తప్పెట్ల సంజీవ,కొండగొర్ల శ్రీనివాస్, ఇనుముల సుధాకర్, భూత్కూరి రవి,రోంటాల రవి, మాట్ల కుమార్,ఎనగందుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మం అనేది కేవలం ఒక మతం కాదు...

# అది సనాతన జీవన విధానం

- స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి
- రంగశాయిపేటలో ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం
- ధార్మిక చైతన్యానికి వేదికగా నిలిచిన సమ్మేళనం





వరంగల్ సిటీ, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి): హిందూ సమ్మేళన నిర్వహణ సమితి రంగశాయిపేట, శంభునిపేట బస్తీ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం వైభవంగా నిర్వహించబడింది. మంగళవారం నగరంలోని రంగశాయిపేట మహంకాళి మైదానంలో జరిగిన అందరూ ఈ కార్యక్రమంలో వేలాదిగా హిందూ బంధువులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ధార్మిక చైతన్యాన్ని పెంపొందించుకున్నారు. సమాజంలో ధర్మబద్ధమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం,హిందూ సంప్రదాయాలను పరిరక్షించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అభినవ వివేకానంద పూజ్యశ్రీ స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి, అఖిల భారత వనవాసి కళ్యాణ పరిషత్ మార్గదర్శి పొన్నపల్లి వెంకటరామ సోమయాజులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి రాధ పాల్గొని సమాజానికి మార్గనిర్దేశం చేసే ప్రసంగాలు చేశారు. స్వామి స్థితప్రజ్ఞానంద సరస్వతి మాట్లాడుతూ హిందూ ధర్మం అనేది కేవలం ఒక మతం మాత్రమే కాకుండా, సనాతన జీవన విధానం అని పేర్కొన్నారు. ఇది సత్యం, అహింస,సహనం, సేవా భావం వంటి విలువలను బోధిస్తుందని చెప్పారు. ఆధునిక కాలంలో యువత పాశ్చాత్య సంస్కృతుల ప్రభావానికి లోనవుతున్న నేపథ్యంలో, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మంపై అవగాహన పెంపొందించుకోవడం అత్యవసరమని అన్నారు. కుటుంబ స్థాయిలోనే పిల్లలకు నైతిక విలువలు, ఆచారాలు, సంప్రదాయాలను బోధించాల్సిన అవసరం ఉందని సూచించారు. ధర్మాన్ని కాపాడటమే కాకుండా, దాన్ని ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన వివరించారు. పొన్నపల్లి వెంకటరామ సోమరాజులు మాట్లాడుతూ హిందూ సమాజం ఐక్యతే అతిపెద్ద బలం అని పేర్కొన్నారు. సమాజంలో విభేదాలు, విభజనలు చోటుచేసుకోకుండా పరస్పర గౌరవంతో, సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంటి సంస్థలు హిందూ ధర్మ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. దేశభక్తి, ధర్మభక్తి రెండూ కలిసే సమాజాన్ని బలంగా నిలబెడతాయని చెప్పారు. యువత తమ బాధ్యతలను గుర్తించి, దేశ నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బోయినపల్లి రాధ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కుటుంబ వ్యవస్థను నిలబెట్టేది మహిళలేనని, వారు పిల్లలకు మంచి సంస్కారాలను అందించడంలో ముందుండాలని సూచించారు. సమాజంలో మహిళలు విద్య, సేవా కార్యక్రమాలలో పాల్గొని ముందుకు రావడం ద్వారా ధార్మిక విలువలు మరింత బలపడతాయని చెప్పారు. మహిళా సాధికారతతో పాటు సంస్కృతి పరిరక్షణ కూడా సమానంగా కొనసాగాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ సమ్మేళనంలో వక్తలు హిందూ సమాజం పట్ల గౌరవభావం, ఏకాత్మకత, స్వధర్మం పట్ల అంకితభావం, సేవా తత్వం వంటి అంశాలను విస్తృతంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా బిజెపి సీనియర్ నాయకులు, సంస్కృతిక విభాగం జోన్ చైర్మన్ కొల్లూరి యోగానంద్ ఆలపించిన దేశభక్తి, హిందూ ధర్మా గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడం, యువతలో విలువల ఆధారిత ఆలోచనలను పెంచడం ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో హిందూ ధర్మ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు కందికొండ మోహన్, కార్యదర్శి శ్రీరామ్ మనోజ్ కుమార్ మరియు మిట్టపల్లి కపిల్, మండలం మొగిలి, రంగశాయిపేట, శంభునిపేట బస్తీ ప్రాంతానికి చెందిన పలువురు ప్రముఖులు, హిందూ ధర్మ సేవకులు, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా నిర్వాహకులు సమాజంలో ఐక్యత, ధార్మిక విలువలు మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.

## దళిత రత్న డాక్టర్ జి వై సోమయ్యకు సన్మానం

- పిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



పాలకుర్తి ఏప్రిల్14/ ప్రజా జ్యోతి / మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళ వారం 135వ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వారితో దళిత వర్గాలకు వైద్య వృత్తిలో అనేక సేవలు అందించిన డాక్టర్ జి వై సోమయ్యకుదళిత రత్న అవార్డు రావడం సంతోశంమని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి డాక్టర్ జి వై సోమయ్యను శాలువాలతో సత్కరించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో దళితుల హక్కుల కోసం కృషి చేశారని వారిని గుర్తించి సేవా పురస్కారం దళిత రాత్న అవార్డు ను వారికి దక్కడం నియోజకవర్గ దళితులకు ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గా సమాజానికి దళితుల హక్కుల కోసం కృషి చేయాలని తెలిపారు. రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందాలని దళితుల సంక్షేమానికి కృషిచేసే విధంగా నాయకుడిగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గెలగాని కుమారస్వామి, మాజీ సర్పంచ్ యాకాంతరావు, కమ్మగారి నాగన్న పన్నీర్ వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సోమ మల్లయ్య, సుబాసు, గాయాల సాలయ్య, గాదపాక ఎల్లయ్య, భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

- మండల వ్యాప్తంగా ఘన నివాళులు



ఖానాపురం /ఏప్రిల్14(ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అశోక్ నగర్, మంగళ వారి పేట, బుధరావుపేట మొదలగు గ్రామలలో ఆయా సర్పంచులు దాసరి రమేష్, జాడి అచ్యుత్, గొంది సుజాత నాగేశ్వరరావు, పెసరు రాణి గోవర్ధన్, దళిత సంఘం నేత జలగం బాబు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సమాజంలో అసమానతలను తొలగించి,అందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు అణగారిన వర్గాలకు రాజకీయ,సామాజిక గుర్తింపు లభిస్తోందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ,విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.గ్రామ అభివృద్ధిలో మరియు సామాజిక ఐక్యతలో అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, భూష బోయిన రాజు, మల్లేష్, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు,నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా దివ్యాంగుల చట్టం అమలు, రాజకీయ రిజర్వేషన్‌కు డిమాండ్

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో దివ్యాంగులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం వరంగల్ జీడబ్ల్యూఎంసీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ నాయకత్వంలో జిల్లా, రాష్ట్ర స్థాయి దివ్యాంగ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎండి అజీమ్



మాట్లాడుతూ, అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగంలో దివ్యాంగులకు కల్పించిన హక్కులను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, దివ్యాంగులను సమాజంలో సమానులుగా గుర్తించాలని అన్నారు. అదేవిధంగా, దివ్యాంగుల ఓటు బ్యాంకును గుర్తించి వారికి రాజకీయ రంగంలో కూడా ప్రాతినిధ్యం కల్పించాలని, రాబోయే రోజుల్లో నామినేటెడ్ పదవులు ఇవ్వడంతో పాటు రాజకీయ రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. అంబేద్కర్ జయంతిని సమానత్వ దినోత్సవంగా భావిస్తూ, దివ్యాంగులకు సమాన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికీ దివ్యాంగుల సమస్యలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, కనీసం ఇప్పటికైనా ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారి మహేందర్, సహాయ కోశాధికారి బైల గోపి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గై సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, సహాయ కార్యదర్శి వేల్పుల ప్రభాకర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సలీం పాషా, సుమన్ పాల్గొన్నారు.

## విశ్వనాథ కాలనీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని వరంగల్ నగరంలోని శంభునిపేట విశ్వనాథ కాలనీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు కర్నే రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఆకారపు రాజగోపాల్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న వివక్షలను తొలగించి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఆయన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఐక్యవేదిక ప్రతినిధి వలపదాసు కృష్ణ, కత్తి సాంబయ్య, సత్యనారాయణ, కర్నే వాసుదేవ్, ఎల్లాగౌడ్, వడ్లకొండ జగన్నాథం, పోలెపాక జనార్దన్, ధర్మపురి రాజగోవింద్, నిహారిక, సుదర్శన్, పేర్న భరత్, గోపి, పాండు తదితర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ జార్జి రెడ్డి వర్ధంతి నిర్వహణ




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** టీపీటీఎఫ్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రంగశాయిపేటలో మంగళవారం కామ్రేడ్ జార్జి రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జార్జి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఉద్యమాలకు జార్జి రెడ్డి గళమెత్తిన నాయకుడని కొనియాడారు. విద్యారంగ సమస్యలను సామాజిక సమస్యలతో అనుసంధానం చేస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ విలువలను కాపాడేందుకు, సమాజంలో ఉన్న అసమానతలపై ఆయన నిరంతరం పోరాటం సాగించారని పేర్కొన్నారు. మతోన్మాద, బూర్జువా శక్తులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించి, ప్రగతిశీల విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) స్థాపించి విద్యార్థులను చైతన్యవంతం చేశారని తెలిపారు. తన ఆశయాల సాధన కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టిన అమరుడిగా జార్జి రెడ్డి నిలిచారని అన్నారు. నేటి తరం విద్యార్థులు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి, పూర్వ రాష్ట్ర బాధ్యులు బెల్లంకొండ రమేష్, కడారి భోగేశ్వర్, ఉపాధ్యాయ దర్శిని పూర్వ సంపాదక వర్గ సభ్యులు బైరి స్వామి, జిల్లా బాధ్యులు బి. పూర్ణచందర్, పి. సురేష్ బాబు, ఎండి. ముజాహిద్ అలీ, బి. ప్రసాద్, పూర్వ జిల్లా అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, మండల బాధ్యులు కె. మోహన్ రావు, పి. మల్లికార్జున్, డి. రమేష్, జె. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- **టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి**

**రాయపర్తి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**రాయపర్తి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహ కమిటీ వారి ఆహ్వానం మేరకు నిర్వహించిన జయంతి వేడుకల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి మహత్తర విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు..అలాగే ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్య, ఐక్యత, చైతన్యం



ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## విద్య తోనే సమాజంలో మార్పు సాధ్యం

- **బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు డా. హరి రమాదేవి**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** భారత రత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని వరంగల్ నగరంలోని కొత్తవాడ గాయత్రి కాలనీలోని రామకృష్ణ క్లినిక్‌లో మంగళవారం అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, వీకేర్ సొసైటీ ఫర్ సోషల్ సర్వీసెస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. హరి రమాదేవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాతగా, సమసమాజ స్థాపనకు జీవితాంతం కృషి చేసిన అంబేద్కర్ ఆశయాలు ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని, ఆ మహనీయుని ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆమె అన్నారు. సామాజిక అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. అలాగే మహిళా సాధికారత, సామాజిక న్యాయం దిశగా ఆయన చూపిన మార్గం నేటికీ సముచితమని పేర్కొన్నారు. అనంతరం పాల్గొన్న వారందరికీ మిఠాయిలు పంచుతూ జయంతి వేడుకలను ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు హరి రమేష్‌బాబు, సభ్యులు మోహన్, సరిత, సతీష్, ఉమ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం నగరంలోని కాశీబుగ్గ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్యశారధ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కూడా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అదేవిధంగా, ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్యక్రమానికి హాజరైన వారితో రోడ్డు భద్రతపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్, పీసీసీ సభ్యుడు నల్లగొండ రమేష్, నగర మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న–మురళి గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్ పాల్గొన్నారు.ఇంకా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, జన్ను రవి, దామెర సర్వేశం, ధూపం సంపత్, జన్ను ఆరుణ్, బిల్లా శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోరంట్ల రాజు, యూత్ కాంగ్రెస్ తూర్పు అధ్యక్షుడు ఎండి సలీం, వరుణ్, ఎన్ ఎస్ యూఐ మాజీ నగర అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ సోమ లక్ష్మి తదితరులు హాజరయ్యారు. అలాగే ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ కోదాటి అనిల్, రాముల బాబు, బొలుగోడ్డు శ్రీనివాస్, భైరబోయిన చంద్రమౌళి, జంజీరాల వేణు, వెల్దండి లక్ష్మణ్, కేశెట్టి వేణు, తోట బాలరాజు, ఈటల ఉమేందర్, ఈసంపల్లి ప్రభాకర్, గుండేటి సతీష్, గజ్జల లింగమూర్తి, కొత్తపల్లి రాజ్ కుమార్, చిరంజీవి, ఎండి మస్తాన్, డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ కుమార్, మంద సన్నీ, ఇనుగాల బాబు, బత్తుల వినోద్ కుమార్, ఐలోని వెంకన్న, కుసుమ మురళి, బండ్ల సురేందర్, ఎండి పాషా, ప్రదీప్, మార్త ఆంజనేయులు, నరిగే శ్రీనివాస్, నెల్లుట్ల ఎల్లయ్య, పెండ్యాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## బుట్టాయిగూడెంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- అంబేద్కర్ ఆశయాలతో సమాన హక్కుల సాధనకు కృషి చేయాలి



**కొన్నాయిగూడెం, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి న్యూస్):** బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీలో అంబేద్కర్ సంఘ నాయకుడు సునార్కాని విజయ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ కాంటెస్ట్ కొండ గురుల వెంకటయ్య, సునార్కని వెంకటయ్య మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. 1891లో మధ్యప్రదేశ్ లోని మొవ్ గ్రామంలో జన్మించిన అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. అంబేద్కర్ సామాజిక, ఆర్థిక రంగాల్లో కృషి చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ సహా అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర ముఖ్యమని గుర్తుచేశారు. భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని వివరించారు. అంబేద్కర్ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రదానం చేసిందన్నారు. సమానత్వం, న్యాయం, సోదరభావం అనే ఆశయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, కుమ్మరి బిక్షపతి (టీచర్), దుర్గం బిక్షపతి, బోసోల విజయ్, కుమ్మరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## బుద్దారం లో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి



**గణపురం ప్రజా జ్యోతి ఏప్రిల్ 14<** గణపురం మండలం లోని బుద్దారం గ్రామం లో జరిగిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సంబురాలు గ్రామ పంచాయతీ ఆవరణ మందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేశారు నేను నేడు బహుజన మహిళా సర్పంచ్ గా ఉండుటకు కారణం అంబేద్కర్ కృషి, వారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కేనని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఐలయ్య, వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం శ్రీ మోడల్ కళాశాల విద్యార్థులకు సన్మానం



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 14** గణపురం మండల కేంద్రంలోని పిఎం శ్రీ మోడల్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులను అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు ఘనంగా సన్మానించి అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. సన్మానం పొందిన వారిలో ఇంటర్ మొదటి సంవత్సరం బి కీర్తన 444/470 (ఎంపీసీ) కే కీర్తన 400/440 (బైపిసి) టీ బాలకృష్ణ 313/500 ద్వితీయ సంవత్సరం ఎం లహరి 896/1000 (బైపిసి) ఎం సృష్టిత 896/1000(ఎంపీసీ) ఎస్ శ్వేత 861/1000 (సీఈసీ) లను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు.

# అగ్ని మాపకశాఖ నియమాలు పాటించాలి

- - ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి
- - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** అగ్నిమాపక శాఖ నియమాలు పాటించాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అగ్ని నివారణ పట్ల మంగళవారం అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ దివాకర చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. .1944 ఏప్రిల్ 14న ముంబాయి డాక్ యార్డులో ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి ఏడాది ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు.హోటళ్లలో అగ్ని మాపక పరికరాలు అన్ని వేళలా పనిచేసేలా ఉంచాలని,ప్రతి అంతస్తులో మెట్ల ద్వారాలు,అగ్నిమాపక పరికరాల స్థానం తెలిపే ఎస్కేప్ ప్లాన్ ఉంచాలని తెలిపారు.ఎయిర్ కండిషనర్ ద్వారా మంటలు వ్యాప్తి చెందకుండా డ్యాంపర్స్ ఏర్పాటు చేయాలని వాటిని ఆటోమేటిక్ డిటెక్టివ్ సిస్టంకు అనుసంధానం చేయాలని సూచించారు.విద్యుత్ వైరింగ్, స్విచ్ లు,ఇతర పరికరాలు క్రమంతప్పకుండా చెక్ చేసుకోవాలని ఏమైనా లోపాలు ఉంటే సరి చేసుకోవాలని అన్నారు. సిబ్బంది అందరికీ హోటల్ ఎక్విప్మెంట్ పై శిక్షణ ఇవ్వాలని తెలిపారు.తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని అగ్నిప్రమాదం లాంటి అత్యవసర సమయంలో ఏ విధంగా ప్రవర్తించాలో శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. వంట గదిలో అగ్నిప్రమాదం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యంగా ఎల్పిజి సిలిండర్లో ఇతర వస్తువులు భద్రపరిచే చోట తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.హోటల్లో బస చేసే ముందు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ప్రమాద సమయంలో బయటకు వెళ్లే మార్గాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ములుగు మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ,వైస్ చైర్పర్సన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా,ఆర్డీఓ వెంకటేష్, డీఎస్పీ కిషోర్ కుమార్,అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.కుమార స్వామి,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 14** గణపురం మండలం చెల్పూర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ కావటి రజిత రవీందర్ దంపతులు హాజరై వీరయ్యపల్లి చెల్పూర్ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, ఉపసర్పంచ్ పొనగంటి మలహల్ రావు, మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకటేశ్వర్లు, వార్డ్ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీనగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 14** గణపురం మండలం గాంధీనగర్ గ్రామం సెంటర్ లో సర్పంచ్ డాక్టర్ ఇంజపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బరిగెల శోభ–బిక్షపతిపాలకవర్గం సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంపటి భువన సుందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు. అప్పాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్ గ్రామపంచాయతీ సిబ్బంది. అంగన్వాడీ ఆశ వర్కర్లు మహిళా సంఘము సభ్యులు గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్బంగా చలివెంద్రాన్ని ఏర్పాటు చేసిన అజంతా యూత్

- ముఖ్య అతిథిగా సర్పంచ్ చింతకుంట్ల సునీత శ్రీనివాస్





**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 14** గణపురం మండలం బస్వరాజుపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అజంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో ఉన్న పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలను తొలగించాలంటే అంబేద్కర్ ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారుఅంబేద్కర్ ఆశయా సాధనకు అజంతా యూత్ అసోసియేషన్ ముందుకు తీసుకెళ్తుంది అని తెలిపారు.అజంతా యూత్ అధ్యక్షులు మిట్టపల్లి అరవింద్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో చలివేంద్రం గ్రామ సర్పంచ్ అయిన సునీత –శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, నాయకులు అజంతా యూత్ అధ్యక్షుడు మిట్టపెల్లి అరవింద్, కుక్కమూడి చిన్నకుమార్, మిట్టపెల్లి అశోక్ , మట్టెవాడ హరీశ్,కుక్కమూడి నవీన్, కుక్కమూడి కుమార్,కుక్కమూడి రమేష్,బోచ్చు చందు, మిట్టపల్లి ప్రశాంత్, పైసా తిరుపతి, రామ్ చరణ్,ప్రణయ్,సాయి గ్రామ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు





**వర్ధన్నపేట ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మండలంలోని ఇల్లంద గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో కూడా ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా బడి పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ చేసి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ అధ్యక్షుడు అబిడీ రాజ్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పోశాల వెంకన్న గౌడ్, బీసీ విభాగం నాయకుడు నాంపల్లి యాదగిరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్, ఎస్సీ విభాగం జిల్లా నాయకుడు మరుపట్ల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మట్వాడ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి ):** వరంగల్ సబ్ డివిజనల్ పరిధిలోని మట్వాడ పోలీస్ స్టేషన్‌లో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎన్. కరుణకార్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం అనే ఆయన గొప్ప సిద్ధాంతాలను కొనియాడారు. అనంతరం ఇన్స్పెక్టర్ ఎన్. కరుణాకర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి పౌరుడికి ఆదర్శమని, ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే వారు రాజ్యాంగ విలువలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజల హక్కుల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్టేషన్ ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



**లింగాల గణపురం, ఏప్రిల్, 14 (ప్రజాజ్యోతి)** మండలంలోని నెల్లుట్ల గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి విద్యావేత్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలకల లో భాగస్వామ్యం అవడం అదృష్టంగా భావిస్తున్నారని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన శ్రమ త్యాగం వెలకట్టలేనిదని ఈరోజు మనమందరం అనుభవిస్తున్న రిజర్వేషన్లు మహిళలకు తాను కల్పించిన రిజర్వేషన్లు ఈరోజు మన కళ్ళ ముందు ఉన్నత హోదాలో కనిపిస్తున్నాయని 18 సంవత్సరాల నిండిన ప్రతి యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించడంలో ఆయన క్రియాశీలకంగా పనిచేశాడని ఆధిపత్యంలో ఉన్న ఆరోజు అధికారులు నాయకులు ఏకీభవించకపోయినా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఓటు హక్కు తోడ్పడుతుందని ఆయన భావించి ఓటు హక్కు కల్పించాలని ఉన్నత వర్గాలకు సంబంధించిన నాయకులు అధికారులు ఉన్నత వర్గాలకే ఓటు హక్కు ఉండాలని అన్నారని ఆయన గుర్తు చేశారు కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రోండ్ల శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ కావ్య ప్రభాకర్ వార్డ్ మెంబర్స్ వేల్పుల శోభారాణి, కత్తి శ్రీవాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, నల్ల విల్సన్, వంగ సతీష్, బండారి మమత అశోక్, గొరిగే సాయిలు, కొమ్మరాజుల రేణుక కొమ్ముర‌య్య, తాండ్ర భరత్, కారాబర్ చెరుకు అజయ్,గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మాజీ డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, మోటే వీరస్వామి,కొత్తకొండ గంగాధర్,కొయ్యడ సుమన్,శాడా వెంకటేష్ పెదబోయిన మల్లయ్య, బొడ్డు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

- పూలమాల వేస్తున్న జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి )** నర్సంపేట పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా నాయకులు ఓర్సు తిరుపతి, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ శివరాత్రి స్వామి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా నాయకులు మండల శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొంగల సురేష్ యాదవ్, గోవర్ధన్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బహిరంగ సభకు చొప్పదండి నియోజకవర్గా ఇన్చార్జి గా పెద్ది సుదర్శన్ రెడ్డి

- పార్టీ సీనియర్ నాయకులను ఇన్‌చార్జీలుగా ప్రకటించిన కేటీఆర్



**నర్సంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి )** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు, ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇన్ చార్జీలను ప్రకటించారు.ఈ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ,ఈ,సభ విజయవంతం కోసం సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించింది. ముఖ్యం గా జగిత్యాల జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ప్రత్యేక ఇన్‌చార్జీలను కేటీఆర్ ఖరారు చేశారు.చొప్పదండి పెద్ది సుదర్శన్ రెడ్డి (మాజీ ఎమ్మెల్యే, నర్సంపేట )సభకు వచ్చే జన సమీకరణ, ప్రాంగణ ఏర్పాట్లు నిర్వహణ బాధ్యతలను పార్టీ సీనియర్ నేతలు గాదరి బాలమల్లు మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించనున్నారు.వీరు క్షేత్రస్థాయిలో ఉండి సభ ముగిసే వరకు అన్ని ఏర్పాట్లను సమన్వయం చేస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి జగిత్యాల సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఇంటర్ పరీక్షల ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినికి ఘనంగా సన్మానం



**ఖిలా వరంగల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** వరంగల్ తూర్పు నియోజకవర్గం 36 డివిజన్ చింతల్ వాస్తవ్యులు పత్తి నర్సింగం, కళావతి కూతురు పత్తి నేమీని కి నిన్న వచ్చిన ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ లో 470 మార్కులకు గాను అత్యధిక మార్కులు 455 సాధించడంతో స్థానిక బీజేపీ 36 డివిజన్ కాంటెస్ట్ క్యాండిడేట్ అభ్యర్థి ఆడెపు వెంకటేష్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతి సందర్భంగా 500 మందికి సహపంక్తి భోజనం

**వర్ధన్నపేట ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో సుమారు 500 మందికి భోజన ఏర్పాట్లు చేసి, స్వయంగా వడ్డించి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు పట్టణంలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా విజయవంతం చేస్తున్నామని సారంగపాణి తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం మాత్రమే కాకుండా, వారి ఆకలి తీర్చడం కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఒక అద్భుతమని కొనియాడారు. అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించిన సన్మాన కార్యక్రమాలపై ఆయన స్పందిస్తూ, మహనీయుడైన అంబేద్కర్ ముందు సన్మానింపబడే వారు తమ స్థాయిని గుర్తించుకోవాలని వ్యాఖ్యానించారు. అలాగే, మండలంలో ఫామ్ హౌస్ నిర్మించుకున్న ఆరూరి రమేష్ అంబేద్కర్ కంటే గొప్పవాడా అంటూ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,





నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 38వ డివిజన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 38వ డివిజన్‌లో మంగళవారం భారత రత్న డా. అంబేద్కర్ 135వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు పళ్ళు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్, జిల్లా మీడియా ఇన్‌చార్జ్ అంకాల జనార్ధన్, చంద్రమోహన్, ఇనుముల అరుణ్, సుంకరి రాజు, ఆరె కార్తీక్, రాజేశ్వరి, పుప్పాల రాజేందర్, అప్పల నాగేష్, తోటకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..!

- **-బీఆరెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు న్యాలా అశోక్ యాదవ్**



**సంగెం, ఏప్రిల్14 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో బీఆరెస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు వెంకటాపురం యాదవ సంఘం బొట్టుదారుడు, కుల పెద్దమనిషి మరియు వార్డు సభ్యులు న్యాలా అశోక్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజంలో అసమానతలను తొలగించి,అందరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు అణగారిన వర్గాలకు రాజకీయ,సామాజిక గుర్తింపు లభిస్తోందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ,విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామ అభివృద్ధిలో మరియు సామాజిక ఐక్యతలో అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామని ఈ సందర్భంగా అశోక్ యాదవ్ తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ని బాధితుని అప్పగింత

- **ఎస్ఐ కి కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు**



**పలిమెల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామానికి చెందిన మందుల రమేష్ మొబైల్ ఫోన్ పోగొట్టుకొగా పలిమెల ఎస్సై రమేష్ చేతుల మీదుగా పోగొట్టుకున్న మొబైల్ ని మంగళవారం రోజున అందచేయడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన మందుల రమేష్ నెల రోజుల క్రితం తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకొని పలిమెల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు స్వీకరించిన పలిమెల ఎస్సై జె. రమేష్ వెంటనే స్పందించి సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ బ్లాక్ చేసి ఈ రోజు సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ని ట్రేస్ చేసి కనుగొని మొబైల్ ఫోను పోగొట్టుకున్న బాధితునికి పలిమెల ఎస్సై చేతుల మీదుగా అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలిమెల ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎవరైనా వ్యక్తులు మొబైలు పోగొట్టు కున్నట్లయితే వెంటనే ఫిర్యాదు చేసినట్లు అయితే వీలైనంత త్వరగా మొబైల్ ను కనుగొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలిమేల పోలీసు స్టేషన్ సిబ్బంది మరియు బాధితులు పాల్గొన్నారు.

## అక్కరాజుపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**తారిగోప్పుల ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి :** మండల కేంద్రం లో అక్కరాజుపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా రెయిన్బో యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జొన్నగోని రవీందర్ ఆధ్వర్యంలో బి . ర్ . అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఊపా అధ్యక్షులు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని తెలిపారు. ఆయన చూపిన మార్గం ప్రతి పౌరుడికి ప్రేరణగా నిలుస్తోందని, విద్య, హక్కులు, స్వాభిమానమే ఆయన బోధించిన గొప్ప సందేశమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు భోగం అనూప్, అంకం రాజు, అక్తర్, హరీ ప్రసాద్, గ్రామ సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ సురేష్, మాజీ సర్పంచ్ వీరేందర్ తదితర గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నాడు తల్లిని నేడు తండ్రిని కోల్పోయిన స్నేహితురాలిని పరామర్శించినా..

- **అమీనాబాద్ మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థినిలు.**
- **మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత.**



**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ కళాశాల మొదటి సంవత్సరం చదువుతున్న ఉప్పరపల్లి గ్రామానికి చెందినా కుక్కల సింధు తండ్రి రాజు సోమవారం నాడు మరణించిన విషయం తెలుసుకున్న తన తోటి కళాశాల లో చదువుకునే స్నేహితులు మంగళవారం నాడు తమ నివాసం ఉప్పరపల్లి గ్రామంలో కలిసి పరామర్శించడం జరిగింది. అనంతరం మూడువేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తోటి చదువుకునే తమ స్నేహితురాలు చిన్నప్పుడే (నాడు)తల్లిని నేడు తండ్రిని కోల్పోవడం తమకు ఎంతో బాధ కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తమ స్నేహితురాలు కుక్కల సింధు ఆమె సోదరి రమ్యశ్రీ బాబాయ్ పిన్ని కుక్కల సుమలత మహేందర్, స్నేహితులు మన్నెం స్రవంతి, పంతంగి సమీరా, మర్ద వర్షశ్రీ ,మంద రచన ,చిలపాక వర్షిత, ముస్కు సింధుజ సీనియర్ పాత్రికేయులు మన్నెం వీరేందర్ రెడ్డి ,పంతంగి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- **పూలమాలలు వేసి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ యాట సుధాకర్**



**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం జల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు అట్టడుగు వర్గాలకు హక్కులు, గౌరవం దక్కుతున్నాయని పేర్కొన్నారు.అక్షర జ్ఞానమే ఆయుధంగా అంబేద్కర్ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా కంది కృష్ణచైతన్య రెడ్డి



**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందినా కంది కృష్ణచైతన్య రెడ్డి నియమితులయ్యారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో పార్టీ అధిష్టానం ఆయనను ఈ పదవికి ఎంపిక చేసింది.

### ››› పార్టీ బలోపేతమే లక్ష్యం

సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ, నియోజకవర్గ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న కృష్ణచైతన్య రెడ్డి.. ఇటీవలే జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తన భార్య శ్వేత (సర్పంచ్) గెలుపులో కీలక పాత్ర పోషించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నారు. ఆయనలోని ఉత్సాహాన్ని, పనితీరును గుర్తించిన నాయకత్వం ఈ కీలక బాధ్యతను అప్పగించింది.

### ››› మ్మెల్యే దొంతికి కృతజ్ఞతలు

తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృష్ణచైతన్య రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు సహకరించిన నియోజకవర్గ, మండల నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం మండలంలో మరియు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# అంబేద్కర్ కేవలం కుల నాయకుడు కాదు సమాజ మార్గదర్శి

- అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన దళిత ప్రజా సంఘాల నాయకులు



**ఏటూరు నాగారం ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో డా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం జాతీయ తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్నికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ. మాట్లాడుతూ అంబేద్కర్ ను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సరైనది కాదన్నారు. అంబేద్కర్ అంటే రాజ్యాంగం మాత్రమే కాదు, సమానత్వం హక్కులు న్యాయం అనే భావ జాలం" మహిళల హక్కులు, కార్మికుల హక్కులు, కనీస వేతనాలు, 8 గంటల పని విధానం అని స్పష్టం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండటానికి కూడా అంబేద్కర్ ఆలోచనలే కారణం. అంబేద్కర్ అన్ని వర్గాల నాయకుడు. రాజ్యాంగంపై పూర్తి అవగాహన అవసరం.. విద్యలో రాజ్యాంగం తప్పనిసరి చేయాలి. గ్రామీణ పాఠశాలలను అభివృద్ధి చేయాలి. సమానత్వ సమాజం లక్ష్యం.. 8వ, 9వ తరగతి నుంచే రాజ్యాంగ పాఠాలు చేర్చాలి.. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లాలి.. విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంచాలి.. "అంబేద్కర్ ను చిన్నగా చూడాలంటే చిన్నదయ్యేది ఆయన కాదు .మన ఆలోచన" సమాజానికి శాశ్వత దీప్తి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కేవలం ఒక కుల నాయకుడిగా చూడటం తగదని స్పష్టం చేశారు. "అంబేద్కర్ కులానికి మాత్రమే నాయకుడు కాదు, సమాజానికే మార్గదర్శి" అని పేర్కొన్నారు. అంబేద్కర్ అంటే కేవలం రాజ్యాంగం మాత్రమే అని భావిస్తే, మనం భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని ఆయన అన్నారు. దళితుల కోసం పోరాటం చేసినప్పుడు అది ఒక వర్గ సమస్య కాదని, ప్రతి మహిళ సమస్యగా భావించాలన్నారు. అలాగే కార్మికుల కోసం నిలబడినప్పుడు అది కుల సమస్య కాదని, ప్రతి శ్రామికుడి హక్కుల కోసం పోరాటమని వివరించారు. అంబేద్కర్ ఆలోచనలు దేశ ఆర్థిక బలం అంబేద్కర్ ప్రవేశపెట్టిన సమానత్వం, ప్రాపర్టీ హక్కులు, 8 గంటల పని విధానం, కనీస వేతనాలు వంటి అంశాలు దేశంలోని ప్రతి పౌరుడికి వర్తించేలా ఉన్నాయని తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా నిలబడటానికి అంబేద్కర్ ఆలోచనలే పునాది అని పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధానాలు, కరెన్సీ నియంత్రణ వంటి అంశాలు కూడా ఆయన రచనల ప్రభావంతోనే రూపుదిద్దుకున్నాయని తెలిపారు. అంబేద్కర్ ను చిన్నచూపు చూడొద్దు అంబేద్కర్ వంటి మహానేతను చిన్నగా చూపించాలని ప్రయత్నిస్తే, చిన్నదవేది ఆయన వ్యక్తిత్వం కాదని, మన ఆలోచనలేనని అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. విద్యలో రాజ్యాంగం తప్పనిసరి చేయాలి పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు భారత రాజ్యాంగం, హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. 8వ, 9వ తరగతుల నుంచే రాజ్యాంగ అంశాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే, తప్పులు చేయకుండా సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. గ్రామీణ విద్యాభివృద్ధికి పిలుపు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మోడల్ స్కూల్స్, గురుకులాల విస్తరణ ద్వారా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణపై నిలిచినవని, ఆయన మార్గంలో నడవడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు వేల్పుల సమ్మక్క. మదరీ పద్మ. ఉద్యోగుల సంఘం నాయకులు గంపల నర్సయ్య. బీసీ సంఘం నాయకురాలు గికురు భాగ్య. మాల మహానాడు నాయకులు గద్దల సత్యం. మదరీ నర్సింగరావు. షానపూరి రామకృష్ణ. దాసరి కృష్ణా. కర్రి రవి కుమార్.తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ మహనీయుని జయంతి వేడుకలు



**వెంకటాపురం,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి ):**అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన చూపిన దారిలోనే ప్రజాస్వామ్య భవిష్యత్తు నిర్మాణమైనదని,ఆ మహనీయుని ఆలోచన విధానాన్ని అమలు చేయడమే ఆయనకు ఘనమైన నివాళి అని దళిత సంఘాల నాయకులు అన్నారు.మంగళవారం ప్రపంచ మేధావి,నవభారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్,మాల మహానాడు,ఎన్ఆర్పీఎస్ దళిత సంఘాలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి మాట్లాడుతూ..సమానత్వం,సామాజిక న్యాయం,అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు.అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు కాల్వ సుందర్ రావు మాట్లాడుతూ..అన్ని దళిత సంఘాలు కలిసి అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం,ఈ వేడుకలో అధికార పార్టీ నాయకులు పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.కలిస్తే గెలుస్తాం విడిపోతే చెడిపోతాం అనే అంబేద్కర్ సూక్తిని దళిత సంఘాల నాయకులు గుర్తుపెట్టుకోవాలని,ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి సమాజ అభ్యున్నతికి పాటుబడాలని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉన్నతమైన చదువులు చదివించి సమాజంలో గౌరవ మర్యాదలు పొందే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు.అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆఖరి నిమిషం వరకు పోరాడి భరతజాతి గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించాలని దేశానికి రాజ్యాంగం అనే రక్షణ కవచాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాన హక్కులు,సామాజిక సమగ్రత కోసం అందరం కట్టుబడి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు.పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**వెంకటాపురం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ..14-04-1891న మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జన్మించిన అంబేద్కర్ భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూ క్యాబినెట్లో న్యాయశాఖ మంత్రిగా పని చేశారని అన్నారు.ఆర్థికవేత్తగా,ప్రొఫెసర్ గా,లాయర్ గా భారతదేశ రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఎన్నో సేవలు అందించారని అన్నారు.అంబేద్కర్ సమాజానికి తెలియజేసిన మంచి మెసేజ్ ఏమిటంటే నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనం హృదయాల్లో నిలిచిపోతావు అని భారతీయులకు తెలియజేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని తెలియజేశారు.భారతదేశ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాలమేడలు రంగుల గోడలు కాదు పౌరుల నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని భారతీయులకు తెలియజేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి డర్ర దామోదర్,సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ,మూడుంబ శ్రీనివాస్,వి ఆర్ కె పురం సర్పంచ్ డి రమ్య,మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి,ఉప సర్పంచ్ పూనెం రాజేశ్వరి,యూత్ ప్రెసిడెంట్ నాని,యువ నాయకులు కిరణ్,ఉద్యమ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, కొప్పుల మల్లయ్య,తోట ప్రశాంత్, కన్నా రెడ్డి,బొల్లే చిన్ని తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి





**నర్సంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయున్ని స్మరించుకుంటూ,పూల మాల వేసి ఘన నివాళ్లులు అర్పించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యంగా రూపకర్త,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ ఈ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఒకటే అని,కులాల అసమానతలు లేకుండా అందరికీ న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారు,ఇలాంటి మహనీయున్ని భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ జయంతిని,ఆయన ఆశయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక కృషి చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అంబేద్కర్ జ్ఞాపకార్థంగా 5 ప్రదేశాలను అభివృద్ధి చేసి,ఆ 5 ప్రదేశాలను అంబేద్కర్ పంచతీర్థాలుగా నామకరణము చేశారు.అంబేద్కర్ జన్మస్థలాన్ని భీమ్ జన్మభూమిగా ఆయన బౌద్ధ మతాన్ని స్వీకరించిన ప్రదేశాన్ని దీక్ష భూమిగా ఆయన చివరి శ్వాస విడిచిన ప్రదేశాన్ని మహా పరినిర్వాణ స్థలంగా ఆయన అంత్యక్రియలు జరిగిన ప్రదేశాన్ని చైత్య భూమిగా తను లండన్ లో చదువుకునేటప్పుడు నివసించిన ఇల్లు ను లండన్ హౌస్ గానామకరణం చేసిన ఘనత భారతీయ జనతా పార్టీది. బీజేపీ ప్రభుత్వం ద్వారా డాక్టర్ అంబేద్కర్ కి అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రధానం చేసిందని,భారతదేశపు సామాజిక నిర్మాణాన్ని అద్వితీయ పాత్రను పోషించిన అత్యున్నత పురస్కారమిచ్చి గౌరవించుకుంది ,అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు సాగుతున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ జూలూరు రాజా రాణి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికారా ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, నియోజకవర్గ యువ మోర్చా నాయకులు జూలూరు మనీష్ గౌడ్, సీనియర్ శీలం సత్యనారాయణ, దుగ్యాల సమ్మయ్య, పోనుగోడు రవీంద్ర చారి, గోలి యుగేందర్,మాజీ ఎంపీటీసీ భాష బోయిన రాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్ గౌడ్, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము,పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, పురాణి రమేష్,కార్యదర్శులు సామల ప్రవీణ్, మాస్ శివ, అశోక్, ఎస్టీ మోర్చా నాయకులు బానోత్ రాజేందర్,శోభన్, యువమోర్చా నాయకులు తప్పేట్ల సతీష్, అబ్బరబోయిన రాజు, చిలువేరు అన్వేష్, సామల సాయి,పట్టణ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## నో హెల్మెట్ - నో ఎంట్రీ

- పోలీస్ స్టేషన్ వద్ద అరైవ్ అలైవ్ పై అవగాహన కార్యక్రమం.
- పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి వాహన పిటిషన్ దారుడు హెల్మెట్ ధరించాలి: ఎస్సై రాజేష్ రెడ్డి.




**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే ఉద్దేశంతో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద అరైవ్ అలైవ్(Arrive Alive)కార్యక్రమంలో భాగంగా నో హెల్మెట్ – నో ఎంట్రీ బ్యానర్‌ను ఎస్సై రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దనీ, అతివేగం కాకుండా పరిమిత వేగంతో వెళ్లాలని అన్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి,పోలీస్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి

- రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్సై రాజేష్ రెడ్డి.



**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డి తన సిబ్బందితో కలిసి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎస్సై ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అక్కడ హాజరైన ప్రజలందరితో కలిసి రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎస్సై ని మరియు పోలీస్ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై లక్ష్మణ మూర్తి, హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి,పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు' తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయి మహిళ మృతి



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 14,** మతిస్థిమితం కోల్పోయి మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చల్లగరిగ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం. చల్లగరిగ గ్రామానికి చెందిన మ్యాదరి పద్మ గత కొంతకాలంగా మతిస్థిమితం బాగోలేక ఇబ్బంది పడుతుంది ఈక్రమంలో సోమవారం ఉదయం 9:30 గంటలకు ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులతో వెతుకగా మంగళవారం ఉదయం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో పద్మ మృతదేహాన్ని గుర్తించినట్లు తెలిపారు. మృదురాలి భర్త మ్యాదరి మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మృతురాలికి కూతురు కుమారుడు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- చెన్నారావుపేట తాసిల్దార్ అబిద్ అలీ



**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని చెన్నారావుపేట తాసిల్దార్ అబిద్ అలీ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. సమాజంలోని అసమానతల తొలగింపునకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాల వల్లే నేడు అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) రషీద్, జూనియర్ అసిస్టెంట్లు, మండల జీపీఓలు, రికార్డు అసిస్టెంట్లు, కార్యాలయ అటెండర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 14,** అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగంధర్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలలో భాగంగా విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన ఎస్ఐ సతీష్, అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచయిత మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు దేశ ప్రజలకు హక్కులు రిజర్వేషన్లు ఓటు హక్కు కల్పించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య ఉపసర్పంచ్ బీజేపీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ రాష్ట్ర చైర్మన్ డబ్బేట రమేష్ సురేష్ రాజేందర్ ప్రతాప్ రాజ్ మహమ్మద్ రాజు నరేష్ నరసయ్య మొగిలి నిర్మల సతీష్ నవీన్ కావ్య లక్ష్మి తిరుపతి రాజేందర్ సదానందం చందర్ రాజమౌళి రాములు నరసయ్య భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్ధంపురంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

- పండ్లు పంపిణీ చేసిన యువజ్యోతి యూత్ సభ్యులు.



**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** త ముగ్ధంపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను యువజ్యోతి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సేవా దృక్పథంతో వృద్ధులకు, చిన్న పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజ్యోతి యూత్ అధ్యక్షుడు చెరిపల్లి రాజు మాట్లాడుతూ..సమాజంలో అసమానతల తొలగింపు కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా, రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన కల్పిస్తూ యువజ్యోతి యూత్ నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్, మాజీ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ మేకల సదానందం,యూత్ ఉపాధ్యక్షుడు సుంకరి రాజు, కార్యదర్శి సదరం రాజు, ప్రచార కార్యదర్శి సుంకరి సురేష్, యువజ్యోతి యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు,చెన్నారావుపేట డప్పు కళా బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పలిమెల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ లో సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు, రాజ్యాంగ నిర్మాణం, మానవ హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాజీ తిరుపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ప్రజల పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి సంబరాలు




**ఖిలా వరంగల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** వరంగల్ తూర్పు నియోజకవర్గం 35 డివిజన్ ఇండిపెండెంట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ క్యాండిడేట్ మేరుగు అశోక్ ఆధ్వర్యంలో శివ నగర్ అంబేద్కర్ భవన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మెరుగు అశోక్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా అన్ని వర్గాల వారికి న్యాయం చేసే విధంగా రాజ్యాంగాన్ని రచించడం అందులో విద్యకు అత్యంత ప్రాధాన్యాన్ని కల్పించడం విద్యా హక్కు, ఓటు హక్కు కల్పించడం జరిగిందని ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జయంతి ని నాలెడ్జ్ డే గా జరుపుకోవడంజరుగుతుందని, అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహిస్తున్నారని విద్య కు అనుకూలం లేని కాలం లో ప్రతికూలం గా మార్చుకొని ఉన్నత విద్య ను అభ్యసించి రాజ్యాంగాన్ని రచించే స్థాయి కి ఎదిగారని ఎస్ సి, ఎస్ టి లకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు సమాజం లోని అన్ని వర్గాలకు న్యాయం చేశారని ఈ సందర్భంగ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దామని, జై భీమ్, అంబేద్కర్కు జోహార్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 35 డివిజన్ పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి,అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షులు పోలేపాక నరేందర్, 35 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు రేణికుంట్ల శివ, దళిత సంఘము జిల్లా నాయకులు సంగి ఎలందర్, పెద్దలు బేర కిషన్, గటిక రాంచందర్, అంకతి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**వర్ధన్నపేట ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, సామాజిక అసమానతలు, కుల వివక్షత, ఆర్థిక వెనుకబాటుతనం వంటి సమస్యలను నిర్మూలించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని కొనియాడారు.గత ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధిలో భాగంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంలో చేసిన సేవలను గుర్తుచేస్తూ జేఏసీ కన్వీనర్ తుమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ని గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు నాయకులు ఆయనను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ ఎంపీపీ అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సిలివేరు కుమారస్వామి యాదవ్, గుజ్జ వీరరాఘవ రావు, తిరుపతి సురేష్ తదితరులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**రఘునాథపల్లి,ఏప్రిల్ 14.(ప్రజాజ్యోతి )**మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఎమ్ ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ జయంతి వేడుకల్లో పాల్గొని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం అయన మాట్లాడుతూ.ఆయన చేసిన సేవలను చిరస్మరణీయమని కొనియాడారు. నవభారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు.సమాజంలో అంటరానితనం, బానిసత్వ నిర్మూలనకు,దళిత వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ వల్లే సాధ్యమైందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్,ఎమ్ ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనాల రవి మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ,దళిత నాయకులు ముషీపట్ల విజయ్, ద్యావరా యాకయ్య,బొల్లం రాజీవ్, గూడ కిరణ్,, అరూరి శ్రీనివాస్,ఆరూరి కూమర్,గడ్డం సందీప్, ఆరూరి దయాకర్,శ్యామ్, మధు,గాదరి అశోక్, మహేష్,అఖిల్,దీక్షిత్, దీపక్ ,తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**ములుగు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** ములుగు మండలం కాసిందేవిపేట గ్రామంలో సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు పూలమాల వేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ ఆలోచనలతో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మేధావులు కావాలని అన్నారు.అతన్ని ఆదర్శంగా తీసుకొని కులమత భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని గ్రామ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి.రాజు,ఉప సర్పంచ్ ఎన్నిండ్ల సుదర్శన్. ఫీల్డ్ అసిస్టెంట్ గుండాల రఘు,వార్డ్ మెంబెర్ సలేందర్ రావు.జిల్లా యూత్ అధ్యక్షుడు మమన్ యాదవ్. యూత్ ప్రెసిడెంట్ కార్తీక్. గ్రామ పెద్దలు బాలసాని మొం-డయ్య,నర్సయ్య. రమేష్.కుమార్.విజయ్.ఐలు మల్లు.వేణు,రజినీకాంత్ సత్యం,అంగన్వాడీ టీచర్లు సరస్వతి.సుజాత,శోభ, రజియా,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డా:బి ఆర్ అంబేత్కర్ జయంతి వేడుకలు.



నర్సంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) నవ భారత నిర్మాత సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు,జిల్లా నాయకులు, నియోజక వర్గ కోఆర్డినేటర్,బిఆర్టియు జిల్లా అధ్యక్షులు,కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు, యూత్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కోలాసోమయ్య దశదినకర్మ లో పాల్గొన్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

శ్రీనివాసరెడ్డి

**రాయపర్తి ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో మంగళవారం కోలా నాగరాజు తండ్రి కోలా సోమయ్య ఇటీవల మరణించగా, ఈ రోజు వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్ స్థానిక నాయకులు అయిన తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య డాంబర్ బాంబ్.. గిరిజన తండాలో కాలుష్య కుంభకోణం..?

- - నర్రెంగ తండాలో రహస్యంగా ప్లాంట్ ఏర్పాటు.. అనుమతులపై గందరగోళం..!
- - గ్రామస్థుల ఆరోగ్యంతో ఆట.. ఎవరి అండతో ఈ అక్రమం..?
- - అధికారులు మౌనం.. రాజకీయ అండదండలేనా కారణం..?



**పర్వతగిరి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ముంజాల కుంట గ్రామపంచాయతీ పరిధిలోని నర్రెంగ తండాలో ఏర్పాటు చేసిన డాంబర్ ప్లాంట్ వివాదాస్పదంగా మారింది. జనావాసాల మధ్యలోనే ప్లాంట్ ఏర్పాటు కావడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి గ్రామపంచాయతీ, రెవెన్యూ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి వంటి విభాగాల అనుమతులు ఉన్నాయా లేదా అన్న విషయంపై స్పష్టత లేకపోవడం గందరగోళానికి దారి తీస్తోంది.అనుమతులు లేకుండానే ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డాంబర్ ప్లాంట్ వల్ల వాయు కాలుష్యం, దుమ్ము, దుర్వాసనలతో ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గిరిజన తండాల్లో ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయడం సరైంది కాదని వారు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించకుండా ఉండటం, రాజకీయ అండదండలతో ప్లాంట్ నిర్వహణ జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్లాంట్ ఏర్పాటు జరిగిందని, దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. డాంబర్ ప్లాంట్ ఏర్పాటుపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్లాంట్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. ప్లాంట్ వద్దకు వెళ్లి యాజమాన్యాన్ని ప్రశ్నించగా వారు సరైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికుడు వినీత్ నాయక్ మాట్లాడుతూ, జనావాసాల మధ్యలో ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని విమర్శించారు. వెంటనే ప్లాంట్‌ను తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

- మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్



**ఖిలా వరంగల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** వరంగల్ తూర్పు నియోజకవర్గం లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కాశిబుగ్గ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా గ్రేటర్ వరంగల్ తోలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రముఖ సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా మరియు న్యాయవాదిగా దేశానికి అపార సేవలు అందించారని తెలిపారు. ఆయన అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం పోరాడి, దళితులు మరియు మహిళల హక్కుల సాధనకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు.అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందించారని, సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా వరంగల్ జిల్లా లో నూతన కలెక్టర్ గాని హాస్పిటల్ గాని దళిత బడుగు బలహీన వర్గాల కోసం వారికి అందుబాటులో ఉండేలా నియోజకవర్గంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది వరంగల్ జిల్లా లోని ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయిలో వైద్య వైద్య సేవలు అందేలా ఆనాడు రూపకల్పన చేయడం జరిగినది ఏ పార్టీ అధికారంలో ఉన్న దళితులు గాని బడుగు బలహీన వర్గాలకు ఒరగపెట్టినటువంటి చరిత్ర ఏమీ లేదు కేవలం టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వం లోని వారి అభ్యున్నతి కోసం అనేక రకమైన సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక్క కేసీఆర్ కి దక్కుతుంది . అని తెలియజేశారు. బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్లు మరియు మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, పట్టణ నాయకులు మరియు యువజన నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.